సంపుటి 50 సంచిక 168 ఫిబ్రవరి 2024

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామ రూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా
అందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు





హ్యాపీ వాలెంటైన్స్ డే
2024

## విషయ సూచిక

సంపాదకీయం – శ్రీనివాస్ గోవర్ధనం.....1

సిడ్నీ తెలుగు అసోసియేషన్ కార్యదర్శి నివేదిక – నరసింహ రావు పెద్దాడ.....2

### శీర్షికలు

మాఘ మాసం విశిష్టత - శ్రీనివాస గోవర్ధనం..... 04

వాలెంటైన్స్ డే.....09

వసంత పంచమి - శ్రీనివాస గోవర్ధనం.....15

చందమామ కథలు .....23

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
email: vahini@sydneytelugu.org

ఎడిటర్
శ్రీనివాస్ గోవర్ధనం

# సంపాదకీయం

వాహిని ప్రియ పాఠక మహాశయులందరికి సంపాదకీయ కార్యవర్గ సభ్యుల ప్రణామములు. మాఘ మాసంలో ఫిబ్రవరి వాహిని మాసపత్రిక పాఠకులందరికీ, సవినయ నమస్సులతో, పఠనానికై ఆహ్వానిస్తున్నాము.

'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు.

మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం.

మాఘమాసంలో ఎన్నెన్నో వ్రతాలు, పర్వదినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరపుకోవటం కనిపిస్తుంది. అందుకే మాసానికి తొలినాళ్ళనుండి అంత విశిష్టత ఉంది.

వాహిని పాఠకులకు సాంకేతిక పరిజ్ఞానం మేళవిస్తూ, ప్రాంతీయ తెలుగుతనాన్ని ప్రోత్సహిస్తూ మేము మీకు అందిస్తున్న ఈ సంచిక మీకు నచ్చుతుందని ఆకాంక్షిస్తున్నాము.

ఈ సంచిక సంపాదకీయంలో మాకు సహకరించి, వాహిని మాసపత్రికకు రచనలు అందచేసిన రచయితలకు, అలాగే ప్రకటన కర్తలకు, సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులకు, కార్యదర్శులకు అందరికి ధన్యవాదాలు.

తెలుగు సంస్కృతి, సాహిత్యంలోని వివిధ అంశాలను స్పృశిస్తూ, వాహిని లో మన తెలుగు వారికి అందించాలనే ఒక తపనతో చేసిన ఈ ప్రయత్నాన్ని సహకరిస్తారని ఆకాంక్షిస్తూ....

మీ శ్రేయోభిలాషులు,

గోవర్ధనం శ్రీనివాస్
vahini@sydneytelugu.org

**President:**
Mr. Venkata Ramanamurthy Voleti
Ph: 0402 137 475
president@sydneytelugu.org

**Vice-President:**
Mr. Veerraju Chowdary Gunnam
Ph: 0431 712 501
vicepresident@sydneytelugu.org

**Secretary:**
Mr. Narasimha Rao Peddada
Ph: 0456 226 000
secretary@sydneytelugu.org

**Treasurer:**
Mr. Sai Gollapudi
Ph: 0409 907 934
treasurer@sydneytelugu.org

**Committee Members:**
**Joint Secretary:**
Mrs. Pushpa Kakani
Ph: 0406 864 860
ec1@sydneytelugu.org

**EC member:**
Mr. Mallikarjuna Reddy Deva
Ph: 0420 599 583
ec2@sydneytelugu.org

**EC member:**
Mr. Ramakrishna Choudary Muthavarapu
Ph: 0422 010 599
ec3@sydneytelugu.org

**Sub-Committees:**
**Telugu Vani (Radio):**
Mr. Mohan Parasu
Ph: 0411 139 088
vani@sydneytelugu.org

**Telugu School:**
Mrs. Visalaxmi Adusumalli
Ph: 0411 383 985
school@sydneytelugu.org

**Telugu Seniors/Public Officer:**
Dr. Ravi Seethamraju
publicofficer@sydneytelugu.org
Ph: 0450 594 526

**Webmaster:**
Mrs. Aparna Susarla
Ph: 0424 558 371
webmaster@sydneytelugu.org

**Telugu Vahini (Magazine)**
Mr. Srinivas Govardhanam
Ph: 0452 366 550
vahini@sydneytelugu.org

Mr. Prasad Mulukutla
Ph: 0430 026 914
vahini@sydneytelugu.org

**Telugu Vanitha:**
Mrs. Lakshmi Danthurty
Ph: 0425 922 259
vanita@sydneytelugu.org

**Telugu Youth:**
Mr. Ravi Sillari
Ph: 0481 372 175

Ms. Sree Varadaraju
Ph: 0428 634 533

**Member of**
- **Federation of Telugu Associations Australia**
- **United Indian Associations**

# Secretary Report

Dear Members,
Greetings with warmth and affection from your Secretary's office. I trust this note finds you all in the best of health and high spirits.

As we step into the heart of March, I'm excited to remind you of the upcoming spiritual feast, the Gita Gana Pravachanam by the esteemed Brahmasri Dr. L.V. Gangadhara Sastry garu. Join us on a serene Sunday, March 24th, 2024, at the Pennant Hill Community Centre for what promises to be a deeply moving exploration of the Gita's timeless wisdom.

Looking ahead with eager hearts, we're planning a vibrant **Ugadi 2024 celebration** at the **Roselea Community Centre** on **May 11, 2024**. The STA Executive Committee is dedicated to crafting an unforgettable experience for our community.

I'm thrilled to share that our Telugu Badi program continues to flourish, with 380 students enrolled for 2024, a significant increase from the 280 students in 2023. This growth is a testament to our collective efforts and the quality of education we provide.

In appreciation of their invaluable contributions, the Badi Sub-committee has honoured 5 dedicated volunteers with promotions to the role of teachers and has warmly welcomed 10 new volunteers to join our schools. This expansion enhances our ability to nurture and educate our students in our beloved Telugu language and culture.

The STA Executive Committee remains steadfast in its commitment to the smooth operation of our association. We always welcome your insights, inquiries, or any concerns you might have. Please don't hesitate to reach out at any time.

Our dynamic sub-committees, including Telugu Seniors, Telugu Vani, Telugu Badi, Telugu Vahini, Telugu Vanitha, STA Web, and Telugu Youth, are the pillars of our mission to promote Telugu language and culture. Their unwavering dedication brings to life a range of activities, from radio programs and Badi classes to our engaging magazine and enriching web content. We encourage our life members to support these endeavours by sponsoring Telugu Vani radio programs for special occasions, offering both cultural celebration and tax benefits under DGR rules.

A heartfelt thank you to all our sponsors for your generous support. Your contributions are crucial to our continued success and the enrichment of our community.

With deepest appreciation and warmest regards,

Narasimha Rao Peddada
Secretary, Sydney Telugu Association

**Telugu Vahini**

తెలుగు వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - **vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

<u>విజ్ఞప్తి</u>

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, వాహిని సంపాదకులు vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# మాఘ మాసం విశిష్టత



హిందువులకు కార్తీక మాసంలో పెట్టె దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది.

'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండుముని మనస్విని మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.

**నదీ స్నానం అర్ఘ్యం:** మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు "దు:ఖ దారిద్ర్య నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!" అని చేసిన తరువాత "సవిత్రేప్రసవిత్రేచ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సస్రదా!" అని చదవాలి. సూర్య భగవానునికి ఆర్ఘ్యమివ్వాలి.

స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను 'మహామాఘం' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమంటారు.

**తిథులు:** మాఘమాసంలో ఎన్నెన్నో వ్రతాలు, పర్వదినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరపుకోవటం కనిపిస్తుంది. అందుకే మాసానికి తొలినాళ్ళనుండి అంత విశిష్టత ఉంది. ఈ మాసంలో వచ్చే ముఖ్యమైన తిథి "శుక్ల పక్ష చవితి" దీనిని "తిల చతుర్థి"అంటారు. దీన్నే "కుంద చతుర్థి" అని కూడా అంటారు. నువ్వులను తింటారు. నువ్వులతో లడ్లు చేసి పంచి పెడతారు. ఈ రోజున "ఢుంఢిరాజును" ఉద్దేశించి, నక్త వ్రతము పూజ చేస్తారు! ఢుంఢిని ఈ విధంగా పూజించడం వలన దేవతల చేత సైతం పూజలందుకుంటారని కాశీ ఖండములో తెలియజేశారు."కుంద చతుర్థి" నాడు కుంద పుష్పాలతో పరమేశ్వరుని అర్చించి రాత్రి జాగారణ చేసినవారు, సకలైశ్వర్యాలను పొందుతారని కాలదర్శనంలో చెప్పబడింది.

**మాఘమాసంలో చేయాల్సిన చేయకూడని పనులు:** కొంతమంది ఈ నెల రోజులు ముల్లంగి దుంపను తినరు. ఈ మాసంలో నవ్వులను, పంచదారను కలిపి కలిపి తింటారు.నువ్వులను దానమిస్తారు. రాగి పాత్రలో గోధుమ రంగుగా ఉన్న నువ్వులను పాత్రతో సహా దానమిస్తే మంచిది.

**పండగలు:**
మాఘశుద్ధ పంచమి"ని శ్రీ పంచమి అంటారు.ఈ పంచమి నాడే "సరస్వతీదేవి" జన్మించిందట. శ్రీ పంచమి రోజును సరస్వతిని పూజిస్తారు. మాఘశుద్ధ సప్తమి ఇదే "సూర్య సప్తమి" లేదా రథసప్తమి అంటారు. తెల్లవారు జామున ఏడు జిల్లేడు ఆకులను అందులో రేగికాయలను ఉంచుకొని తలాపై పెట్టుకొని స్నానం చేస్తే ఏడు విధాలైన శాపాలు నశిస్తాయట.

ఈ రోజున చిక్కుడుకాయలతో రథం చేసి కొత్త బియ్యంతో పాయసాన్ని వండి చిక్కుడు అకులలో పెట్టి సూర్యునికి నివేదన చేయడం ఆచారం. భీష్మాష్టమి మాఘమాసంలో శుక్లపక్షంలో రోహిణి నక్షత్రం ఉన్న అష్టమి తిథినాడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తూ ఉండగా అభిజిత్ లగ్నంలో భీష్మ పితామహుడు ధ్యాన స్థితుడై ప్రాణాలను విడిచిపెట్టాడట. స్వచ్ఛంద మరణం ఆయనకి వరం. మాఘ ఏకాదశిని భీష్మ ఏకాదశి అని కూడా అంటారు. ఈరోజున విశేష పూజలు చేయడం ఆనవాయితీ. ఇక మాఘమాసంలో వచ్చే ప్రతి ఆదివారాలు మహిమాన్వితాలే. ఈ విధంగా మాఘమాసమంతా "శివరాత్రి"వరకూ అన్ని పర్వదినాలే.



మాఘమాసంలో శుద్ధ విదియనాడు బెల్లం, ఉప్పు దానం చేయటం మంచిది. దీంతోపాటు పార్వతీ పూజ, లలితావ్రతం హరతృతీయ వ్రతం చేస్తుంటారు. శుద్ధ చవితిన ఉమా పూజ, వరదా గౌరీ పూజ, గణేశ పూజ చెయ్యడం మొల్ల పువ్వులతో శివపూజ చెయ్యడం ఉంది. ఈ చవితినాడు చేసే తిలదానానికి గొప్ప పుణ్యఫలం చెప్పారు. శుద్ధ పంచమిని శ్రీపంచమి అని అంటారు. ఈ రోజున సరస్వతీ పూజ చెయ్యటం విశేష ఫలప్రదం. దీన్నే కొన్ని ప్రాంతాల్లో వసంత పంచమి, రతికామదహనోత్సవం అనే పేరున జరుపుకొంటారు.

శుద్ధ షష్టిని విశోకషష్టి అని, మందార షష్టి అని, కామ షష్టి, వరుణ షష్టి అని కూడా అంటారు. ఈ రోజున వరుణ దేవుడిని ఎర్రచందనం, ఎర్రని వస్త్రాలు, ఎర్రని పుష్పాలు, ధూపదీపాలతో పూజించాలి. శుద్ధ సప్తమిని రథసప్తమి అని అంటారు. ఈ రోజున సూర్య జయంతిని జరుపుతారు. రథసప్తమీ వ్రతం ఎంతో విశేషమైనది. అష్టమి నాడు భీష్మాష్టమిని చేస్తారు. కురువృద్ధుడు భీష్మడికి తర్పణం విడవటం ఈనాటి ప్రధానాంశం. నవమి నాడు నందినీదేవి పూజ చేస్తారు.దీన్నే మధ్వనవమి అని అంటారు. ఆ తర్వాత వచ్చే ఏకాదశికి జయ ఏకాదశి అని పేరు. దీన్నే భీష్మ ఏకాదశి వ్రతమని చెబుతారు. కురువృద్ధుడు భీష్మాచార్యుడు మరణించిన సందర్భం గుర్తుకు తెచ్చుకుంటారు. ఈ తిథినాడే అంతర్వేదిలో లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం జరుపుతుంటారు. ద్వాదశినాడు వరాహ ద్వాదశీ వ్రతం చేస్తారు. త్రయోదశి విశ్వ కర్మ జయంతిగా పేరు పొందింది. మాఘపూర్ణిమకు మరీ మరీ విశిష్టత ఉంది. ఈ రోజున కాళహస్తిలో స్వర్ణముఖి నదిలో స్నానం చేయటం, ప్రయాగ త్రివేణీ సంగమంలో స్నానం చేయటం విశేష ఫలప్రదాలు. సతీదేవి జన్మించిన తిథిగా కూడా మాఘపూర్ణిమను చెబుతారు.

మాఘమాసంలో వచ్చే కృష్ణపాడ్యమి నాడు సౌభాగ్యప్రాప్తి వ్రతం చేస్తారు. కృష్ణ సప్తమినాడు సర్వాప్తి సప్తమి వ్రతం, సూర్యవ్రతాలు జరుగుతాయి. అష్టమినాడు మంగళా వ్రతం చేస్తుంటారు. కృష్ణ ఏకాదశిని విజయ ఏకాదశి అని, రామసేతు నిర్మాణం పూర్తి అయిన రోజున గుర్తు చేసే తిథి అని చెబుతారు. కృష్ణ ద్వాదశినాడు తిల ద్వాదశీ వ్రతం జరుపుతుంటారు. మాఘ కృష్ణ త్రయోదశిని ద్వాపర యుగాదిగా పేర్కొంటారు. మాఘ కృష్ణ చతుర్దశి నాడు మహాశివ రాత్రి పర్వదినం వ్రతం జరుపుతారు. మాఘమాసంలో చివరిదైన కృష్ణ అమావాస్యనాడు పితృశ్రాద్ధం చెయ్యడం అధిక ఫలప్రదమని పెద్దలంటారు.ఇలా మాఘమాసంలో ఎన్నెన్నో వ్రతాలు, పర్వదినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరపుకోవటం కనిపిస్తుంది. అందుకే మాసానికి తొలినాళ్ళ నుండి అంత విశిష్టత ఉంది.




Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

# వాలెంటైన్స్ డే




తల్లుల కోసం మదర్స్ డే, తండ్రుల కోసం ఫాదర్స్ డే, సోదరీమణుల కోసం సిస్టర్స్ డే, మహిళల కోసం వుమెన్స్ డే... ఇలా అందరికీ ప్రత్యేకంగా ఓ రోజు ఉన్నట్టు ప్రేమికుల కోసం ప్రేమికుల రోజు ఉంది. ఆ రోజునే వాలెంటైన్స్ డే అంటారు. అసలు ప్రేమను వ్యక్తం చేయడానికి ఒక రోజు అంటూ ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరమే లేదు. ప్రేమను ఎప్పుడైనా ఎలాగైనా వ్యక్తం చేయొచ్చు. అయితే వాలెంటైన్స్ డే జరుపుకోవడం వెనుక ఓ చరిత్ర ఉంది. అసలు వాలెంటైన్స్ డే అంటే ఏంటీ? ఆ రోజును ప్రేమికుల రోజుగా ఎందుకు గుర్తిస్తారు? ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజు ఎందుకు జరుపుకొంటారు? తెలుసుకుందాం.

వాలెంటైన్స్ డే ఎందుకు జరుపుకొంటారు అన్న ప్రశ్నకు రకరకాల సమాధానాలున్నాయి. వేర్వేరు చరిత్రలున్నాయి. అందులో బాగా ప్రాచుర్యంలో ఉన్నది మాత్రం వాలెంటైన్ గురించి. ఈ వాలెంటైన్స్ డే ఇప్పటిది కాదు. క్రీస్తు శకం 270 నాటిది. హింస, స్వార్థం, ద్వేషం లాంటి దుర్గుణాలపై పోరాడటానికి ప్రేమను మించిన ఆయుధం లేదని నమ్మేవాడు క్రైస్తవ మతగురువు వాలెంటైన్. క్రీస్తు శకం 270 కాలంలో రోమ్‌లో ఉండేవాడు. తాను నమ్మిన ప్రేమ సిద్ధాంతాన్ని యువకులకు బోధించేవాడు. యువతీయువకుల మధ్య ప్రేమ చిగురించేలా

చేసేవాడు. అంతేకాదు... ప్రేమలో మునిగితేలుతున్న యువతీయువకులకు దగ్గరుండి మరీ పెళ్లి జరిపించేవాడు. ఆ సమయంలో రోమ్‌ను పాలిస్తున్న చక్రవర్తి పేరు క్లాడియస్. క్రూరాతిక్రూరమైన రాజు. ప్రేమ పెళ్లిళ్లు కాదు కదా అసలు పెళ్లిళ్లంటేనే ఆ చక్రవర్తికి ఇష్టం లేదు. అందుకే పెళ్లిళ్లపై నిషేధం విధించాడు.



ఒవైపు పెళ్లిళ్లు అంటే ఇష్టం లేని రాజు క్లాడియస్... మరోవైపు ప్రేమ పెళ్లిళ్లను ప్రోత్సహిస్తున్న వాలెంటైన్. ఆ రాజ్యంలో ప్రేమ పెళ్లిళ్లు ఎక్కువైపోయాయి. ఏం జరుగుతుందా అని క్లాడియస్ ఆరా తీశాడు. వాలెంటైన్ ప్రేమ పాఠాల గురించి తెలిసింది. అంతే... ఈ ప్రేమలకు, పెళ్లిళ్లకు వాలెంటైన్ కారణమని తెలుసుకున్న క్లాడియస్ అతడిని బంధించాడు. రాజద్రోహం చేశాడన్న ఆరోపణలతో మరణశిక్ష విధించాడు. అయితే ఎంతోమంది ప్రేమ పెళ్లిళ్లకు కారణమైన వాలెంటైన్... జైలులో ఉండగా జైలు అధికారి కూతురితో ప్రేమలో పడ్డాడు. అయితే వాలెంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీశాడు. చనిపోయేవరకు ప్రియురాలి గురించే తలచుకుంటూ ఉన్నాడు వాలెంటైన్. ‘Your Valentine’ అని ఆమెకు ఓ లేఖ కూడా రాశాడు. అలా ‘Your Valentine’ అనే మాట ప్రేమికుడికి పర్యాయ పదంగా మారిపోయింది.

ఫిబ్రవరి 14న వాలెంటైన్‌ను ఉరి తీశారు కాబట్టి అదే రోజున వాలెంటైన్స్ డే అంటే ప్రేమికుల రోజు జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అయితే భారతదేశంలో మాత్రం ప్రేమికుల దినోత్సవం జరుపుకోవడం 1990వ దశకంలో మొదలైంది. ఆర్థిక సరళీకరణ తర్వాత వాలెంటైన్స్ డే ఇండియాలో పాపులర్ అయింది. వివాదాలు కూడా ఉన్నాయి. ఇది ప్రేమికుల రోజు భారతదేశ సంస్కృతి కాదంటూ వ్యతిరేకించేవాళ్లున్నారు. వాలెంటైన్స్ డే వచ్చిందంటే చాలు... విశ్వహిందూ పరిషత్, శివసేన, భజరంగ్‌దళ్, శ్రీరాం సేన లాంటి హిందుత్వ సంస్థలు రంగంలోకి దిగుతుంటాయి. ప్రేమికుల రోజును వ్యతిరేకిస్తూ ధర్నాలు, ఆందోళనలు, గొడవలు మామూలే. ఇక ప్రేమికుల రోజు కార్పొరేట్ కంపెనీలు సృష్టించిన మాయ అన్న వాదన మరొకటి ఉంది. ఎందుకంటే వాలెంటైన్స్ డే సందర్భంగా వందల కోట్ల వ్యాపారం జరుగుతూ ఉంటుంది.

అసలు ప్రేమను వ్యక్తం చేయడానికి ప్రత్యేకంగా ఒక రోజంటూ అవసరమా? ప్రేమకు డేట్స్, డెడ్‌లైన్స్ ఉంటాయా? అనంతమైన ప్రేమను ఏడాదంతా వ్యక్తం చేసినా సమయం చాలదు కదా? అనేవాళ్లు ఉంటారు. ప్రేమను సెలబ్రేట్ చేసుకోవడానికి ఓ రోజును కేటాయిస్తే తప్పేముంది అనేవాళ్లూ ఉన్నారు. సో... వాలెంటైన్స్ డే చుట్టూ జరిగే చర్చ కూడా ప్రేమలా అనంతమైనది. శాశ్వతమైనది.


# AMARAVATHI

DOSA • BIRYANI • INDO-CHINESE

Address: 42 Marion St, Harris Park NSW 2150
Menu: amaravathiharrispark.net.au
Phone: (02) 8606 2279


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145


Venkat Kantipudi
B.Com, MPA, FIPA, FTIA
MORTGAGE BROKER
&
TAX AGENT
TAX RETURNS
AND ACCOUNTING
11/55, Phillip Street, Parramatta, NSW
Ph: 02 9633 2536, Mob: 0421 374 365
e-mail:venkat@associatedaccounting.com.au


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

# వసంత పంచమి

వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని మదన పంచమి అని కూడా అంటారు. ఈ పండుగ యావత్ భారతదేశంలో విశేషముగా జరుపుకుంటారు. ఈ రోజు సరస్వతి దేవికి పూజ చేయవలెను. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు తెలిపెను. అందువలన దీనిని వసంతోత్సవము అని కూడా అంటారు.

"మాఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభమగును. ఈనాడు విష్ణువును పూజింపవలెను. వసంత పంచమి విశిష్టత :- సరస్వతీదేవి మాఘ పంచమి నాడు శ్రీ పంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్న పెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. సంగీత నృత్య సాహిత్యాలకు కూడా ఈ దేవీయే మూలం కనుక ఈ తల్లిని నృత్య కేళీవిలాసాలతో స్తుతిస్తారు. ఈ శ్రీ పంచమినే వసంత పంచమి అని మదన పంచమి అని అంటారు. ఈ తల్లిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధించమని బ్రహ్మవైవర్తపురాణం చెప్తోంది. ఈ శ్రీపంచమినాడు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారదునకు శ్రీమన్నారాయణుడు వివరించినట్లు దేవీ భాగవతం చెప్తోంది.



మాఘమాసం శిశిర ఋతువులో వసంతుని స్వాగత చిహ్నముగా ఈ పంచమిని భావిస్తారు. ఋతురాజు వసంతుడు కనుక వసంతుని ప్రేమను కలిగించేవాడు మదనుడు కనుక మదనుణ్ణి అనురాగవల్లి అయిన రతీదేవిని ఆరాధన చేయటం కూడా శ్రీపంచమినాడే కనబడుతుంది. వీరి ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి. దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి. అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞానరాశులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. మేధ ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అని పిలుస్తారు. శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘమాసంలో పంచమి తిథినాట సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.

"చంద్రికా చంద్రవదనా తీవ్రా మహాభద్రా మహాబలా భోగదా భారతీ భామా గోవిందా గోమతీ శివా" అని ప్రతిరోజూగాని, పంచమినాడు సప్తమి తిథులలో కాని సరస్వతీ జన్మనక్షత్రం రోజు గాని పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయి. అహింసకు అధినాయిక సరస్వతిదేవి. సరః అంటే కాంతి. కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ. ఈ అహింసామూర్తి తెల్లని పద్మములో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకనే ఈ తల్లి చేతిలో ఎటువంటి ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాల అవసరం ఏమీ వుండదు కదా. ఈ తల్లిని తెల్లని పూవులతోను, శ్వేత వస్త్రాలతోను, శ్రీగంధముతోను, అలంకరిస్తారు. పచ్చని వస్త్రాలను లేక తెల్లని వస్త్రాలను ధరించి తెల్లని పూలతో అర్చనాదులు చేసి క్షీరాన్నాన్ని నేతితోకూడిన వంటలను నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు.

'వాగేశ్వరీ, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, నీలసరస్వతి, ధారణ సరస్వతి, పరాసరస్వతి, బాలాసరస్వతి" ఇలా అనేక నామాలున్నప్పటికీ "సామాంపాతు సరస్వతీ.... " అని పూజించే వారు ఆ తల్లికి ఎక్కువ ప్రేమపాత్రులట. సరస్వతీ దేవిని ఆవాహనాది షోడశోపచారాలతో పూజించి సర్వవేళలా సర్వావ స్థలయందు నాతోనే ఉండుమని ప్రార్థిస్తారు. వ్యాసవాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేదవిభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు, కావ్యాలు రచించడం జరిగిందంటారు. పూర్వం అశ్వలాయనుడు, ఆదిశంకరాచార్యులు కూడా ఈ తల్లిని ఆరాధించి ఉన్నారు.


TaxNET
AUSTRALIA
TaxNET Australia Pty Ltd
Suite 7, Level 7 Strathfield Plaza
11 The Boulevarde
Strathfield NSW 2135
Our Accounting Services
• Individual Accounting and Taxation
• General Dealing with ATO on behalf of clients
• Personal Budgeting
• Income Online Tax Returns (Partnerships, Companies, Trust, SMSF)
• Monthly and Quarterly Financial Reporting
• BAS/GST Preparation and Lodgment
• Business budgeting and cash flow reports
• Taxation Planning and Review
• Amendments of Tax Returns
• Previous years Tax Returns
• Representing clients in ATO audits and litigations
• Business coaching and planning
• General Bookkeeping advice
• Accounts Payable / Receivable
Gopal Gatiganti
Registered Tax Agent
& Accountant


Ph: 02 9763 5282
0404495123
WEEKEND
BREAKFAST
BUFFET
Royal
Paradise Biryani
The Indian Tasty Buzz
$11.99
8.00
-11.00
AM
Enjoy fresh south Indian breakfast buffet. idly, Puri, vada, pav bhaji, Mysore bonda, upma, pongal, dahi vada etc.

**ARCADIA BUILDERS**
BUILDING HAPPY FUTURE

# Building Happy Future!

**Call Us**

+61 431 106 121

**Email Us**

info@arcadiabuilders.com.au

**Address**

Suite 2.05, 6 Parkview Drive, Sydney Olympic Park, NSW 2127

# తెలుగువాణి

*Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz*
*or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650*
*Or Tunein App on Android / iPhone*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*

*Mr Chandrasekhar Raghavaraju – Convener*

*Mr Mohan Kumar Parasu - Coordinator*

*Mrs Pushpa Kakani - Coordinator*

*For sponsorship and other details contact :*
*Convener on 0411 139 088or*

*Email: vani@sydneytelugu.org*

❖❖❖❖❖



RAMAHOMES

VPJ Constructions and Services

Phone: 0450 602 036
Website: vpj.com.au

Architectural Frames and Trusses
Manufacturer of Steel Frames and Trusses

Address: 81 Riverstone Parade,
Riverstone NSW 2765
Phone: 0450 602 036


A new beautiful smile
Is just a phone call away
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285



# బామ్మగారు – బాబిగాడు

బాబి అయిదోతరగతి చదువుతున్నాడు. తల్లితండ్రులు లేరు. అన్ని పనులకు బామ్మ మీద ఆధారపడటం బాబిగాడికి అలవాటు. నిద్రలేచాక పక్కబట్టలు దులుపుకోలేడు. పళ్లను తోముకోలేడు. స్నానం చేసుకోలేడు. అన్నం స్వయంగా తినలేడు. బామ్మతోడు లేకుండా బడికి వెళ్లి రాలేడు.

తోటిపిల్లలతో ఆటలాడటానికి భయం. పాటలు పాడటానికి భయం. టీచర్లిచ్చిన ఇంటిపని స్వయంగా చేసుకోలేడు. వాడి మందబుద్ధి గురించి ఉపాధ్యాయులు అప్పుడప్పుడూ బామ్మతో ఫిర్యాదు చేసేవారు.

మనవడి మందబుద్ధి అలా ఉండిపోతుందేమోనని బామ్మ భయం. 'స్వయంగా నీ పనులు నువు చేసుకోడం నేర్చుకో,' అని చెప్పి చెప్పి విసిగిపోయింది. తనేమయినా అయిపోతే మనవడి గతేమిటని దిగులు పడుతుండేది. మనవడికి పక్షులను జంతువులను చూపించి వాటి పిల్లలు ఎలా ఇతరులపై ఆధారపడకుండా బతుకుతున్నాయో అర్థమయేలా వివరించేది.

బాబిగాడికి అవేవీ చెవిన పడేవి కావు. సతాయించి బామ్మ చెబితే, 'అబ్బ ఆ సొదంతా చెప్పకు. నీవు తోడు ఉన్నావుగా నాకేమిటి భయం?' అని చిరాకు పడుతుండేవాడు. బామ్మ తన ప్రయత్నం తాను మానలేదు. ఆ సంవత్సరం బాబిగాడు చదివే పాఠశాలలో ఐదవ తరగతి పిల్లలతో అరకులోయకు రెండు రోజుల విహారయాత్ర వేశారు. మినీ బస్సులో ప్రయాణం. అందరితో పాటు బాబిగాడు కూడా బయలుదేరాడు.

బస్సు ఘాట్‌రోడ్‌లో మలుపులు తిరిగినప్పుడల్లా పిల్లలు ఒకరి మీద ఒకరు పడి కేరింతలు పెట్టసాగారు. బస్సు కొండల మీద నుంచి పోతున్నప్పుడు లోయల దృశ్యాలు చూసి పిల్లలు సంబరపడుతూ టీచర్లు ఉన్నా


రన్న ధ్యాస కూడా మరిచిపోయారు. కేకలు, చప్పట్లు. ఒకటే సందడి!

బాబిగాడికి ఇవేమీ పట్టలేదు. ఒక్కడే బిక్కుబిక్కుమని సీటుకు అతుక్కుపోయి నట్లు కూర్చున్నాడు. అది చూసి పిల్లలు, 'మీ బామ్మ గుర్తుకొచ్చిందా! ఆమెను తీసుకురా వలిసింది. అయ్యో పాపం. బామ్మ లేకుండా బాబిగాడు ఉండగలడా?' అంటూ గేలి చేయ సాగారు. బాబిగాడిలో ఉక్రోషం పెరిగింది. ముఖం ఎర్రబడింది.

బస్సు అరకు లోయ చేరింది. పిల్లలం దరూ బిలబిల బస్సు దిగారు. అందరకూ ఆకలి దంచుతోంది. టీచర్లు చూపించిన కేంటీన్ లోకి పిల్లలు చొరబడ్డారు. ఒకరిపై ఒకరు పరిహాసాలాడుకుంటూ పిల్లలు వేడి వేడి ఫలహారాలు తినసాగారు. ఒక్క బాబి గాడు మాత్రం ఫలహారం ముందు పెట్టు కుని కూర్చున్నాడు.

ఇడ్లీ తినబోతే చట్నీ జారి చొక్కాపై పడింది. నీరు తాగబోతే గ్లాసు పక్కనున్నవారిమీదకు మళ్ళింది. అందరూ నవ్వారు. 'పాపం బాబి గాడు. ఏ పనీ చేసుకోలేడు,' అని గేలి చేశారు. బాబిగాడిలో రోషం తొంగి చూసింది. ఎలా గోలా ఫలహారమయిందనిపించుకున్నాడు.


టీచర్లు పిల్లలనందరినీ క్యూలో నిలబె ట్టించారు. దగ్గరలో ఉన్న పద్మావతి ఉద్యాన వనంకి అందరు బయలుదేరారు. తోటలో రకరకాల మొక్కలు, పూలు క్రోటన్లు, జంతు వులు పక్షుల ఆకారాల్లో పొదలు ఉన్నాయి. పిల్లలు వాటిని చూశారు. గిరిజనుల చరిత్ర, సంస్కృతికి సంబంధించిన అనేక చిహ్నాలను వారు అక్కడ చూసి ఆనందించారు.



మధ్యాహ్నం రెండయింది. అందరూ భోజనానికి ఊర్లోకి వచ్చారు. బాబిగాడికి మళ్ళీ సమస్య వచ్చిపడింది. ఏది ఎలా కలు పుకోవాలో ముందు ఏది తినాలో బాబిగాడికి అర్థం కాలేదు.

బాబిగాడి అవస్థను చూసిన పిల్లలు, 'ఇప్పుడు మీ బామ్మ వచ్చి తినిపించదులే, అన్నీ కలుపుకుని ఈ రోజుకు తిను,' అని సలహాలివ్వడం ప్రారంభించారు. బాబిగాడు ఎలాగోలా భోజనం ముగించాడు. చేతులు శుభ్రం చేసుకున్నప్పుడు చొక్కా పూర్తిగా తడుపుకోవడం బాబిగాడికి చాలా అవమాన మనిపించింది. సాయంత్రం వరకు పిల్లలతో గడిపి అందరితో పాటు లాడ్జి చేరుకున్నాడు.

లాడ్జీలో బస. పిల్లలందరకూ ఆ అను భవం కొత్త! అసలే చలికాలం. అందులోనూ అరకులోయ చలి. పులిలా మీద పడి పలుక



రించింది. కాళ్లను డొక్కల్లో ముడుచుకుని తెచ్చుకున్న దుప్పట్లు కప్పుకుని అందరూ నిద్రపోయారు.

తెల్లవారింది. బాబిగాడికి మళ్లీ కష్టాలు ఆరంభమయ్యాయి. పళ్లు తోముకోవడానికి బ్రష్ పట్టుకోగానే బామ్మ గుర్తుకొచ్చింది. రోజూ బామ్మే దగ్గరుండి పళ్లు తోమేది. తోటి పిల్లలు చకచక బ్రష్ చేసుకుంటూ తనను గమనించడం చూశాడు. మొత్తంమీద బ్రష్ చేసుకోవడం పూర్తి చేశాడు. అందరిలాగే కొళాయి వద్ద స్నానం చేశాడు. ఉదయం ఫలహారం చేసేటప్పుడు చొక్కా మీద చట్నీ వేసుకోకుండానే జాగ్రత్తపడ్డాడు.

ఫలహారం తీసుకున్నప్పుడు తోటిపిల్లలు గమనించకపోవడం బాబిగాడికి మంచిదే అయింది. తడబాటు తగ్గింది. అంతలో పిక్నిక్ బస్సు హోటలు ముందుకొచ్చి ఆగింది. దగ్గరలో ఉన్న జలపాతం చూడటానికి అందరూ బస్సెక్కారు. కొంతసేపటికి బస్సు జలపాతం వద్దకు చేరుకుంది. ఏటవాలుగా ఉన్న ఒక చాపరాయి మీద నుండి గోస్థనీ నది నీరు ఒక లోయలోకి వరదలా జారిపడుతుంది. నీరు పడుతున్నప్పుడు వచ్చిన హోరుమన్న శబ్దం ఒక రకమైన భయాన్ని ఆనందాన్ని కలిగిస్తుంది. తుంపర్లతో కూడిన చల్లనిగాలి శరీరాలను తాకుతూ పిల్లలను ఆనంద పరవశులను చేసింది. బాబిగాడు మరీ ఆనందం పొందాడు. అంతవరకు ఇల్లు కదలని అతడికి, ఆ విహారయాత్ర ప్రయాణం అతడి మనస్సును హత్తుకుంది. అక్కడ విశ్రాంతి పొందాక తిరుగు ప్రయాణమయ్యారు. తిరుగు ప్రయాణంలో కొండల మీద కోతుల గుంపులు చూస్తూ పిల్లలు భలే సరదా పొందారు. దారిలో బొర్రా గుహలు చూశారు. విశాలమైన ఆ గుహలో చిట్టిచీమల్లా పిల్లలు బారులు తీర్చి తిరిగారు. గుహల సౌందర్యాన్ని చూశాక అందరు మళ్లీ బస్సెక్కి పొద్దు కుంకకముందే ఊరు చేరారు. ఎవరిళ్లకు వారు చేరుకున్నారు.

మనవడు ఇల్లు చేరేసరికి అవ్వ ఆప్యాయంగా మనవడిని అక్కున చేర్చుకుని, 'ఎలా అయింది ప్రయాణం? ఎంతమంది వచ్చారు? విశేషాలు ఏమిటి? విహారయాత్ర నీకు నచ్చిందా! బాగా ఆనందించావా,' అంటూ ఏవేవో ప్రశ్నలు వేసింది బామ్మ. 'అవన్నీ వివరంగా చెబుతాను బామ్మా. ముందు నాకు భోజనం పెట్టు. ఆకలిగా ఉంది.' అన్నాడు బాబిగాడు. అవ్వ గబగబ భోజనం వడ్డించింది. అన్నం కూర కలిపి

బామ్మ తనకు తినిపించబోతుంటే బాబిగాడు ఆపాడు. తనే స్వయంగా తిన్నాడు. బామ్మ సాయం లేకుండానే ఎంగిలి చేయి కడుక్కున్నాడు. బామ్మ నివ్వెరపోయింది. యాత్ర విశేషాలు చెబుతూ బాబిగాడు పక్క బట్టలు సర్దుకున్నాడు. మనవడు స్వయంగా చేసుకుంటున్న పనులు చూసి బామ్మకు నోట మాట రాలేదు. అలిసిపోయి నిద్రపోయిన బాబిగాడి పక్కన బామ్మ చోటు చేసుకుని పడుకుంది.

తెల్లవారింది. బాబిగాడు స్వయంగా బ్రష్ చేసుకున్నాడు. బామ్మ స్నానం చేయించబోతుంటే 'వద్దు బామ్మా, నేనే స్నానం చేసుకుంటాను,' అని అన్నాడు. తరువాత భోజనం చేసి చకచక బడికి పోయాడు. బామ్మ నిశ్చేష్టురాలయింది. బడి వదిలే సమయానికి బాబిగాడిని తీసుకురావడానికి బామ్మ ఎదురుగా వెళ్తే బాబిగాడు బామ్మను చూసి 'పద పద, నేనొక్కడినే ఇంటికి వచ్చేయగలను. నేనింకా చిన్నపిల్లాడినేమీ కాను!' అంటూ బామ్మ కన్నా ముందుగానే ఇల్లు చేరుకున్నాడు. సాయంత్రం హోమ్‌వర్క్ కూడా తనే చేసుకున్నాడు. బామ్మసాయం తీసుకోలేదు. ఆ రాత్రి బామ్మ 'అన్నం తినిపిస్తాను. రా నాయనా,' అని పిలిస్తే 'నీవు తినిపించనక్కరలేదు అన్నం వడ్డించి పెట్టు చాలు,' అని తిరిగి సమాధానమిచ్చాడు.

బాబిలో ఇంత త్వరగా మార్పు వస్తుందని ఊహించలేదు బామ్మ.

వారం రోజుల తర్వాత ఒక ఉపాధ్యాయురాలు బామ్మకు కనిపించి, 'మీ బాబిగాడు బాగా మారాడు. అరకు విహారయాత్ర మీ మనవడిలో మార్పు బాగా తెచ్చింది. మీ మనవడి గురించి మీరిక దిగులు పడనక్కరలేదు. బయట ప్రపంచం, తోటి పిల్లలను గమనించి ఎంతో నేర్చుకున్నాడు. మనమనుకుంటున్నట్లు బాబిగాడు మందుడు కాడు బద్ధకస్తుడు అంతే. ఆ బద్ధకం విహారయాత్రలో వదిలింది!' అన్నారు.

బామ్మ దిగులు పటాపంచలయింది. స్వయంగా పనులు చేసుకుపోతున్న మనవడిని చూసి ఆమె మురిసిపోయింది.



(చందమామ కథలనుంచి సేకరించింది)

RAY
Accounting & Finance Group
VIJAY DANTU CPA
Home Loans & Tax Returns
SMSF Loans & Audits
Mob: 0412309469

LACHIY HOMES
Your Happiness is Our Satisfaction BL No. 323075C
0431081640
www.achiyhomes.com.au Email: info@achiyhomes.com.au
Custom Built Homes
Dual Occupancy/Duplex
House & Granny Flat
Granny Flat
Knock Down & Re-Build